
31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 26 నవంబర్ 2025
పేజీలు : 8

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 25 :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో వడ్డీలేని రుణాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర 2లో



## పాపం వాళ్లు

### ఇన్నాళ్లు మావోయిస్టుపార్టీలో ఉన్నరని భ్రమ!

### వాళ్ళు బస్తర్,మాడ్ సహా ఎక్కడ లేరంటున్న మల్లోజుల, తక్కళ్లపల్లి!

# 'ఇక తిరిగి' రారు..!

**చురకలు ప్రత్యేక ప్రతినిధి :** వీళ్లంతా మావోయిస్టు పార్టీలో ఉన్నారా?లేరని తేలి పోయింది..ఎప్పుడో ఒకసారి తిరిగి వస్తారని అనుకున్నారు.30 ఏళ్ల నుండి..40 ఏళ్ల నుండి ఇప్పటి వరకూ ఎదిరి చూడని వారులేరు.మావోయిస్ట్ పార్టీ లో చేరినతమవాళ్ళు ఇంకా బతికి ఉన్నారని భావిస్తున్న కుటుంబాల వారు గుండె ధైర్యం తెచ్చు కోవాలి..దశాబ్దాలుగా పార్టీ ఎక్కడో ఉంటే చాలు అనుకున్నారు.తిరిగి రావొచ్చు లేదా అమరులుగా మారుతారు. కానీవ్వు అని నిట్టూర్పు లో ఉన్న కుటుంబాలకు చివరికి కన్నీళ్లే మిగిలాయి.లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల వేణుగోపాల్ రావు,తక్కళ్లపల్లి వాసుదేవరావు లను అడిగితే అలాంటి వారు బస్తర్,ఛత్తీస్ ఘడ్ సహా ఇతర రాష్ట్రాలలో లేరని చాలా స్పష్టంగా చెప్పారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1983 తర్వాత అప్పటి పోలీస్ నిర్బంధం లో అడవిబాట పట్టినట్టు లెక్కల్లో ఉన్నట్టు అందరూ భావించారు. కానీ ఇప్పుడు ఆ పది మంది అన్నల గూర్చి వింటే చాలు గుండె బరువెక్కుతుంది..పాపం ఈ పదిమంది ప్రాణాలు తో ఉన్నది ముమ్మాటికి తప్పే .మావోయిస్ట్ పార్టీలో చేరిన వారిలో పలువురు నేతలు లొంగిపోతున్నారు.బీజేపీ సర్కార్ తలపెట్టిన ఆపరేషన్ లో ఖతం చేయబడుతున్నారు.ఆ పది మంది ఏ లెక్కల్లో కూడా లేరు.అగ్ర నేతలు చెప్పారు కాబట్టి ఇక వారు తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారు.ఇంత కాలం వరకు ప్రభుత్వం నుంచి ఆ అన్నలపై రివార్డ్ కూడా ప్రకటించింది..వాళ్లు ఎవరు వాళ్లు ఏమయ్యారు .వాళ్ళెవరో చూద్దాం.ఉమ్మడి జిల్లాలో నుండి మాయమైన వారు..మంతిని మాజీ ఎం ఎల్ ఏ రాంరెడ్డి స్వయానా భావ మరిది గంకిడి సత్యనారాయణ రెడ్డి పెద్దపల్లి ఐటిఐ తర్వాత వరంగల్ జిల్లాలో పై చదువుల కోసం వెళ్లి పోయారు.ఐతే గంకిడి సత్యన్న పార్టీలో చేరారని..ఆయన రాష్ట్ర,లేదా కేంద్ర కమిటీలో సభ్యుడిగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.ఆపార్టీ నుంచి వచ్చిన ఓ ముఖ్య నాయకుడు అసలు గంకిడి సత్యనారాయన రెడ్డి ఏ కమిటీ లో లేరు..పార్టీకి రాలేదన్నారు.ఇంకా ఆలేటి రామ లచ్చులు,పాలితం 1983 లో యుజి లో ఉన్నారు.ఇది పోలీస్ స్టేషన్ రికార్డ్ :65 ఏళ్ల వయస్సున్న రామ లచ్చులు గూర్చి చెప్పారు.ఆలాంటి వాళ్ళు కూడా చూడ లేదు అని అన్నారు.అంటే రామలచ్చులును ఎవరు చంపారు.మాయం చేసారు.మరో విద్యార్థి నాయకుడు ధాతు అశోక్ వరంగల్ జిల్లా స్టూడెంటుగా పార్టీలో చేరారు,గోపయ్యపల్లి .ఇప్పుడు అశోక్ వయస్సు 42,డిగ్రీ చదువుతున్న కొడుకు ఎక్కడ ఉన్నాడో చెప్పమంటూ పెద్దపల్లి పోలీసులు అనేక సార్లు అశోక్ తల్లి తండ్రులను చిత్రహింసలకు గురి చేసారు..పాపం ఎక్కడ బతికి లేదని తేలి పోయింది.హుజూరాబాద్ కు చెందిన మాజీ దళపతి పంజాల వెంకట్ నారాయణ అదృశ్యం వీడలేదు.ఎందరో నాయకులు లొంగిపోతే ఆయన మాత్రం జాడలేరు.1983 నుంచి ఇప్పటివరకు జాడలేని కాసులపల్లి కి చెందిన అలువాల ప్రభాకరరెడ్డి ఎల్లవరం దళం లో డిప్యూటీ కమాండర్ స్థాయి నుంచి పని చేస్తూ మాయం అయ్యాడు. తెలంగాణ రాష్ట్రం సర్కార్ కొంత కాలంగా సానుకూలంగా ఉండడంతో ఇప్పటికీ జాడలేదు.జూలపల్లి మండలంలో వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన దికొండ శంకరయ్య రాడికల్ యువ సంఘంలో చేరారు.తీవ్ర నిర్బంధ పరిస్థితుల నేపథ్యంలో శంకరయ్య మాయం కావడంతో ఆయన 1984 లో యుజీ ఐనట్టు కనిపించారు.. అయితే తీరా చూస్తే శంకరయ్య పార్టీలో లేనే లేరని -2లో

# చెక్ డ్యామ్ పేల్చివేత వెనుక కాంగ్రెస్ కుట్ర

- తనుగుల చెక్ డ్యామ్ పేల్చివేతపై సమగ్ర విచారణ చేయాలి
- దోషులను అరెస్టు చేయాలి
- మేము నిర్మిస్తే.. కాంగ్రెస్ కూల్చుతోంది
- మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు
- తనగుల చెక్ డ్యామును పరిశీలించిన హరీష్ రావు

(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)



హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మండలం తనుగుల చెక్ డ్యామ్ కూల్చివేత వెనుక కాంగ్రెస్ నేతల హస్తం ఉందని,దీనిపై సమగ్ర విచారణ చేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, దాసరి మనోహర్ రెడ్డిలతో కలిసి చెక్ డ్యామ్ ను సందర్శించారు.అనంతరం విలేకరులతో మాట్లాడారు.గత ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం నిర్మించి రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేసిందని, మిషన్ కాకతీయ ద్వారా చెరువులమరమ్మతులు చేసిందని,కాలువలు 2లో

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళా సాధికారత దిశగా అడుగులు
- 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళా మహిళ సంఘంలో సభ్యురాలుగా చేరాలి
- మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు పంపిణీలో మంత్రి పొన్నం ప్రభాకర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 25 :** మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు ప్రభుత్వం విడుదల చేసింది. హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన 7 మండలాలకు హైదరాబాద్ లోని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాస గృహంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు అందించారు.హుస్నాబాద్ లోని 7 మండలాల్లోని 5329 స్వయం సహాయక సంఘాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయల వడ్డీ రుణాలు చెక్కులు పంపిణీ చేశారు. అందులో కరీంనగర్ జిల్లా పరిధిలోని చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు సంబంధించి 1524 మహిళా సంఘాలకు 1.72 కోట్ల రూపాయలు వడ్డీలేని చెక్కులను మహిళా సంఘాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ అందించారు.ఇందులో చిగురు మామిడి మండలానికి సంబంధించి 821 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు, సైదాపూర్ మండలానికి సంబంధించి 2లో

## స్థానిక ఎన్నికల్లో నిజమైన కాంగ్రెస్ వాదులనే గెలిపించాలి

-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 25 :** స్థానిక ఎన్నికల్లో నిజమైన కాంగ్రెస్ వాదులనే గెలిపించాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలంలోని కన్నాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి డిసిసి అధ్యక్షుడు గాజెంగి నందయ్యతో కలసి మాజీ మంత్రి జీవన్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడిన కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని, పార్టీకి ఏళ్ల తరబడి సేవలందిస్తున్న గాజెంగి నందయ్యను జిల్లా అధ్యక్షునిగా నియమించడం దానికి నిదర్శమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ప్రచారాలకే పరిమితమై అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు నిజమైన కాంగ్రెస్ వాదులకే ఓటు వేసి గెలిపించాలని, రంగులు మార్చేవారిని నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాపూర్ గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం



**చురకలు విలేకరి, జగిత్యాల నవంబర్ 25 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం ను నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా గృహ హింస, లైంగిక వేధింపుల నివారణ, నిషేధ పరిష్కార చట్టం తో పాటు వివిధ మహిళా చట్టాలపై సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయ వాది హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న 16 మంది మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సీ.హన్మంత్ రెడ్డి,పూసాల అశోక్ రావు,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్, మహిళా జేఏ సి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీ మంజరి, బీసీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ, జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ,బక్క శెట్టి లక్ష్మి, కరుణ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మొదటి పేజీ తరువాయి...**703 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు వడ్డీలేని చెక్కులను అందించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు మహిళా సంఘాలకు విడుదల చేసిందని హుస్నాబాద్ నియోజకవర్గంలోనీ 7మండలాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయలు చెక్కులు ఇవ్వడం జరిగిందన్నారు. వడ్డీలేని రుణాలు పొందిన మహిళా సంఘాలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలకు లోన్ కావాలన్నా బ్యాంకర్లు మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనీ ఆకాంక్షించారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం ఎన్ని కోట్లు అయినా లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. మహిళా సంఘాలకు రుణాలకు సంబంధించి వడ్డీలు ప్రభుత్వమే చెల్లిస్తుందని పేర్కొన్నారు. 18 సంవత్సరాల పైన మహిళలందరూ మహిళాసంఘాల్లో చేరి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. మహిళలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందనీ,ప్రజా పాలన ప్రభుత్వం ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మొదటి పేజీ తరువాయి...** ప్రభుత్వం 3.50 లక్షల మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు సోమవారం విడుదల చేయగా, జగిత్యాల జిల్లాలో 2025-26 వ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 11,825 స్వయం సహాయక సంఘాలకు రూ. 10.69 కోట్లు వడ్డీ లేని ఋణాలు విడుదల అయ్యాయని తెలిపారు, మహిళలు ఆర్థికంగా మరియు అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ పథకం ప్రారంభించి అందిస్తున్న చీరల రంగు, డిజైన్లు చాలా బాగున్నాయని మహిళలు తెలపడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న అర్హులైన లబ్ధిదారులకు వారికి నేరుగా 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 10853 ఇండ్లు సుంజూరు అయ్యాయని కొంతమంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుని గృహ ప్రవేశ కార్యక్రమాలకు ఆహ్వానించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న, ఆన్లైన్లో దరఖాస్తు, నేరుగా తనకు గాని, జిల్లా కలెక్టర్ కు గాని దరఖాస్తులు ఇచ్చినవారికి అర్హులైన వారిని ఎంపిక చేసి రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో నడవాలని, మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సీఎం రేవంత్రెడ్డి సంకల్పించారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అనేక రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అనగా మహాలక్ష్మి పథకం, ఉచిత కరెంటు 200 యూనిట్ల వరకు, 500 రూపాయలకు సిలిండర్, రేషన్ కార్డులు, 5 కిలోల సన్న బియ్యం వంటి అనేక కార్యక్రమాలు అనులు చేస్తున్నామని తెలిపారు. ప్రజల మద్దతుతో ప్రజా ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మహిళలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వడ్డీ లేని రుణాల పంపిణీ గురించి మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కును అందించారు. ఈ కార్యక్రమలో ఆర్డవో మధుసుధన్, డీఆర్డీవో రఘువరన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యామ్ పేల్చివేత వెనుక కాంగ్రెస్ కుట్ర

**మొదటి పేజీ తరువాయి...** నిర్మించిందని,ప్రాజెక్టులు నిర్మించిందని, రాష్ట్రవ్యాప్తంగా 1200 చెక్ డ్యాములు నిర్మించిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ నాయకులు తాము నిర్మించిన చెక్ డ్యాములను కూల్చుతున్నారని మండి పడ్డారు. దేశాల మధ్య యుద్ధాలు జరిగినా చెరువులను ప్రాజెక్టులను ఏమీ చేరని,టెర్రరిస్టులు కూడా ఏనాడు ప్రాజెక్టుల జోలికి వెళ్లలేదని ఆయన అన్నారు. కానీ కాంగ్రెస్ నేతలు టెర్రరిస్టుల కంటే క్రూరంగా చెక్ డ్యామ్ విషయంలో వ్యవహరించారని ఆయన మండిపడ్డారు. ఇసుక మాఫియా వెనుక కాంగ్రెస్ నేతల హస్తం ఉందని అన్నారు. రాత్రిపూట భారీ శబ్దంతో పేలుడు సంభవించిందని చెక్ డ్యామును ఇసుక మాఫియా పేల్చివేసిందని, దీని వెనుక కాంగ్రెస్ నేతల, పెద్దపెల్లి ఎమ్మెల్యే హస్తము ఉందని రైతులు చెప్తున్నారని ఆయన అన్నారు. చెక్ డ్యామ్ పేల్చివేతతో రైతులకు, మత్స్యకారులకు, గంగపుత్రులకు నష్టం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు వృధా అన్న ముఖ్యమంత్రి మల్లన్న సాగర్ నుండి జలాలను ఎందుకు తీసుకువెళ్తున్నారని ప్రశ్నించారు. చెక్ డ్యామ్ నాణ్యత లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అంటున్నారని, ఈ చెక్ డాం 23 కోట్ల రూపాయలతో నిర్మించింది ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి చెందిన రఘురాం కన్స్ట్రక్షన్స్ సంస్థ అని ఆయన తెలిపారు. ఒకవేళ నాణ్యత లేకుండా కూలిపోతే వెంటనే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో లక్ష క్యూసెక్కుల వరద వచ్చి మానేరు డ్యామ్ గేట్లు ఎత్తినప్పటికీ చెక్ డ్యాముకు ఏమీ కాలేదని, అలాంటిది రాత్రికి రాత్రి డ్యామ్ ఎలా కూలిపోతుందని ఆయన ప్రశ్నించారు. కలెక్టర్ పోలీస్ కమిషనర్ సంఘటన స్థలాన్ని సందర్శించారని, వెంటనే దోషులను అరెస్టు చేయాలని, తిమ్మిని బమ్మిని చేసే ప్రయత్నం మానుకోవాలని ఆయనకితో పలికారు. ఈ వ్యవహారంపై నిజాయితీగా విచారణ జరిపి దోషలను గుర్తించి వారి వద్ద నుండి డబ్బులను వెంటనే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఇబ్బంది కలగకుండా కాపర్ డ్యాం నిర్మించి రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సూచించారు. ఇసుక మాఫియా వెనుక మంత్రులకు ఎమ్మెల్యేలకు వాటాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ కుట్ర వెనుక అధికార పార్టీ నేతలు ఉన్నందునే చర్యలు తీసుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలకు రైతుల ప్రయోజనాల కంటే ఇసుక మాఫియా ప్రయోజనాలు ముఖ్యమని హరీష్ రావు మండిపడ్డారు. గతంలో హుస్నేమియా వాగు పై చెక్ డ్యామ్ పేల్చివేతకు ప్రయత్నం చేశారని, నిర్మల్ జిల్లా స్వర్ణ వాగు మీద చెక్ డ్యామ్ ను పేల్చి వేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెక్ డ్యాములను కూల్చడం నిత్య కృత్యమైందని ఆయన అన్నారు. రాత్రి 8 గంటల వరకు తాము చేపలు పట్టామని.. ఉదయాన చూసేసరికి కూలిపోయిందని రైతులు చెబుతున్నారని ఆయన వివరించారు. కాంగ్రెస్ నాయకులే ఇసుక మాఫియా అవతారం ఎత్తారని ఆయన దుయ్యబట్టారు. వేలాది లారీలు ట్రాక్టర్లు అక్రమంగా నడుపుతూ దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇసుక తరలింపుకు చెక్ డాం అడ్డంగా ఉందని, నీళ్లు ఉంటే ఇసుక తీయలేమని ఉద్దేశంతోనే డ్యామును పేల్చి వేశారని ఆయన అన్నారు. గతంలో పెద్దపెల్లి జిల్లా హుస్నేమియా వాగుపై చెక్ డ్యామ్ పేల్చివేస్తే జిలెటిన్ స్టిక్స్ తో సహా రైతులు నిందితులను పట్టుకున్నారని, కానీ వారు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు అయినందున స్వయంగా రైతుల ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఆయన ఆరోపించారు. ఆనాడే కేసు నమోదు చేసి ఉంటే ఈ సంఘటన పునరావృతం అయి ఉండేది కాదని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి హైదరాబాదులో హైదరాబాద్ తో నిరుపేదల ఇల్లు కూరుస్తున్నారని, ఇక్కడ కాంగ్రెస్ నేతలు చెక్ డ్యాములు కాలువలు కూలుస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నేతలు గందే శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ పింగిలి రమేష్, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, పింగిలి ప్రదీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాపం వాళ్ళు 'ఇక తిరిగి' రారు!

**మొదటి పేజీ తరువాయి...** అంటున్నారు. అలాగే గోదావరిఖని నుంచి మాయమైన తాళ్లపల్లి తిరుపతి 1990 లో సికాస లో పనిచేస్తూ కనపడకుండా పోయారు. కోరుట్ల కు చెందిన బెజ్జారపు కిషన్, మెకానిక్ 1985 లో అడవి బాట పట్టారు అంటూ.. ఈపాటికి ఆయన మావోయిస్టు టాప్ లిస్టు లో సీసీ స్టాయి లో ఉంటారని అందరూ ఊహించారు. అప్పట్లో కిషన్ ఆర్ ఎస్ యు తో సంబంధాలు కలిగి ఉన్నాడు. దీంతో పార్టీకి వెళ్లారని ప్రచారం కావడంతో భార్య పిల్లలు కిషన్ రాకకోసం ఎదురు చూస్తున్నారు ఈ మధ్య కాలంలో అనేక సార్లు పత్రిక ద్వారా లొంగిపొమ్మంటూ భార్య విన్నమించారు. కానీ కిషన్ మాత్రం పార్టీలో లేరని ముఖ్యులు చెబుతున్నారు. విల్లందరూ ఏమీ అయ్యారో తెలియని



విషయంకాదు. అప్పట్లో అంటే 1985 తర్వాత పోలీసులు మిలిటెంట్లను చంపి దేహాలను బయటకు ఇవ్వలేదు. నక్సల్స్ అణిచివేతలో పాల్గొన్న పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరించారు. మరో వైపు పోలీసు ఏజెంట్ల టీమ్ నల్ల దండు ముఠా కూడా మిలిటెంట్ల చంపి వాళ్ళే కాల్చి బూడిద చేశారు. యువ కులను చంపి కనీసం ఫోటోలు కూడా రిపోర్టర్లకు ఇవ్వలేదు. పాపం వారు అలా ఆ జాబితాలో ఉన్న వారే కావచ్చు. వారి బంధువులు ఇంకా పార్టీలో ఉన్నారని ఎదిరి చూస్తున్నారు. వందల మంది నెలకొరుగుతుండగా వారి శవాల గుట్టలు గుట్టలుగా పడుతున్నాయి. లొంగిపోతున్న వారి లెక్కల్లో కూడా లేరు. వారు ఏ విధంగా చూసినా ఏ లెక్కల్లో లేరు ఇది నిజం నూరు శాతం నిజం.!!

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**చురకలు ప్రతినిధి కోరుట్ల, నవంబర్ 25 :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని రైతు వేదికలో,కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించిన వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజగౌడ్ ప్రారంభించారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గంలోని 2766 స్వయం సహాయక సంఘాలకు రూ. 2 కోట్లు 58 లక్షల విలువైన వడ్డీ లేని రుణాలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడంతో ,అదనపు కలెక్టర్ కార్యక్రమానికి హాజరై



మహిళ సంఘాలకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"మహిళల అభివృద్ధి కోసమే ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమల్లోకి తెచ్చింది.మహిళలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు,సోలార్ ప్లాంట్లు, స్కూల్ యూనిఫార్ముల పంపిణీ వంటి ఎన్నో సేవలను మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తోంది" అని తెలిపారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని గుర్తుచేశారు.వడ్డీలేని రుణాల వినియోగంపై మహిళలకు పూర్తి సమాచారం,అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి,ఎంపిడీవో రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,జిల్లా-మండల-గ్రామ సమాఖ్య సభ్యులు,సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

## -కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్‌రావు

**చురకలు ప్రతినిధి కోరుట్ల నవంబర్ 25 :** కోరుట్ల మండలం యూసఫ్‌నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన డాంబర్ రోడ్డును మంగళ వారం స్థానిక నాయకులు ప్రజలతో కలిసి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్‌రావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వం .ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇస్తూ



అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం అని పేర్కొన్నారు గత ప్రభుత్వంలో ఈ రోడ్డు మంజూరై నప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు నిలిచిపోయా యని అయితే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల అవసరాన్ని గుర్తించి కాంట్రాక్టర్ తో చర్చించి రోడ్డు పనులను పూర్తి చేయించామని నర్సింగ్‌రావు తెలిపారు అనంతరం యూసఫ్‌నగర్ చింతలపేట చౌలమద్ది గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడిన నర్సింగ్ రావు మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది అని అన్నారు.



# జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలి

## -జగిత్యాల డిఎస్పీ రఘుచందర్

**చురకలు విలేకరి, గొల్లపల్లి, నవంబర్ 25 :** మల్లన్నస్వామి జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో జరిగే మల్లన్నస్వామి జాతర ఉత్సవాలపై




డిఎస్పీ రఘుచందర్ సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జాతరకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, జాతరకు వచ్చే భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వాహన దారులు మితిమీరిన వేగంతో, ఓవర్లోడ్తో వాహనాలు వెళ్లవద్దని,ప్రతి ఒక్కరు పోలీస్ సిబ్బందికి సహకరించాల న్నారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి, గొల్లపల్లి ఎస్ఐ కృష్ణాసాగర్ రెడ్డి, ధర్మపురి ఎస్ఐ మహేష్, వెల్లటూర్ ఎస్ఐ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## -జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 25 :** ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణ శివాజీ రెడ్డి గార్డెన్స్ లో రాయికల్ మండలానికి చెందిన 142 మందికి,రాయికల్ పట్టణానికి



చెందిన 35 మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు,25 మందికి మంజూరైన 25 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మీ,షాది ముభారక్ చెక్కులని,11 మందికి మంజూరైన 2 లక్షల 65 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయికల్ మండలంలో మొత్తం 910 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు స్వయం సహాయక సంఘాల మహిళలకు అందిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్యానికి మహిళా సంక్షేమనికి పెద్ద పీట వేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్,తాహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, మండల పంచాయతీ అధికారి సుష్మ, పి ఆర్ ఏ ఈ ప్రసాద్, పాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి,రాజలింగం,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,నాయకులు పడిగెల రవీందర్ రెడ్డి,కోల శ్రీనివాస్,రవీందర్ రావు,మరి పెల్లి శ్రీనివాస్,సామల్ల వేణు,సురేందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రమ్మ ఇళ్లను పీహెచ్సీ కేంద్రంను పరిశీలించిన అదనపు కలెక్టర్



**చురకలు ప్రతినిధి కోరుట్ల,నవంబర్ 25 :** కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అవి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి ఆయన జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మధ్యాహ్న భోజన పంపిణీ విధానాన్ని పరిశీలించి,విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందుతున్నదా అని వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన అదనపు కలెక్టర్, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, మందుల లభ్యత,సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించారు.ఈ పర్యటనలో ఎంపీడీవో రామకృష్ణ,ఐలాపూర్ పిహెచ్సి ఇన్చార్జ్ డాక్టర్ సమీనా,పంచాయతీ కార్యదర్శి నవీన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల డిసిసి అధ్యక్షులుకి సన్మానం



**చురకలు ప్రతినిధి కోరుట్ల,నవంబర్,25 :** ఇటీవల డిసిసి అధ్యక్షుల నియామకంలో భాగంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్నికైన నందయ్య ను నియమించారు.మంగళవారం కోరుట్ల పట్టణ డీలర్ల పక్షాన ఆత్మీయ సన్మానం చేశారు.ఈ సందర్భంగా నందయ్యకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నంత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమం లో అధ్యక్షులు జేరుపోతుల శంకర్,మగ్గిడి వెంకటి,ఎల్లంకి రమేష్,నూనె నవీన్, శ్రీపతి పరమేశ్వర్,గుడ్ల శ్రీనివాస్,ఆడెపు సతీష్,శ్రీమన్నారాయణ,తాటికొండ అశోక్,కుంచెం వెంకటేష్,ఇంతియాజ్‌లు కోరుట్ల పట్టణ డీలర్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలిపారు.

# వెల్గటూర్ మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 25 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పలు గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ది దారులకు మంజూరైన 61 చెక్కులను మంగళవారం మండల పరిషత్ కార్యాలయం లో తహసీల్దార్ శేఖర్, ఎంపీడీఓ వెంకటప్రసాద్,ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఏఎంసి చైర్ పర్సన్ గుండాటి గోపిక రెడ్డి మాట్లాడుతు నిరుపేదకుటుంబాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఒక్కొక్క లబ్ధిదారుకు 1లక్ష 116 రూపాయల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది**
**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 25 :** తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేసే దిశగా అడుగులు వేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు సెర్ప్ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గంలో 2434 స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 2 కోట్ల 12 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణ ీలో భాగంగా చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్యం తర్వాత ఇందిరమ్మ కుటుంబం చేసిన త్యాగం,పాలన విధానం వెల కట్టలేనిదన్నారు.దేశంలో తొలి మహిళ ప్రధానిగా,ఉక్కు మహిళగా ఇందిరాగాంధీ ఖ్యాతి గడించారన్నారు. ఇందిరమ్మ పాలనలో గరిబీ హఠావో, బ్యాంకుల జాతీయాకరణ లాంటి ప్రజా ఉపయోగ విధానాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. మహిళాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు.స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని, ఎన్నికల తర్వాత గ్రామాల అభివృద్ధికి నిధుల వరద ప్రారంభం అవుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం రు. 5 లక్షలు అందిస్తుందన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని, అధికారులు బిల్లులు తొందరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ తో పండగ రల రెట్టింపు అయ్యిందని తెలిపారు. మహిళలకు అందిస్తున్నా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం స్థానిక అదనపు కలెక్టర్ రాజ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటుందని మహిళలకు పెట్రోల్ బంక్ ల ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్, స్కూల్ యూనిఫామ్ లు, మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని తెలిపారు. వడ్డీలేని రుణాల పంపిణీ పై మహిళలందరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామ సమాఖ్య సభ్యులు, సెర్ఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసమే ఇందిరమ్మ చీరల పంపిణీ

**-పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు..?**
**-మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 25 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తుందని, పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం కేసిఆర్ బతుకమ్మ పండుగకు చీరలు పంపిణీ చేస్తే సీఎం రేవంత్రెడ్డి ఓట్ల కోసం ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని, ఇందిరాగాంధీకి తెలంగాణకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. గ్రామ పంచాయితీలకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం సరికాదని, పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. అబద్దాలతో పబ్బం గడుపుకొని కమిషన్లతో జేబులు నింపుకుంటున్నారని, బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, బిసిలపై కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ చూపిస్తుందన్నారు. ఎప్పటికైనా మాజీ సీఎం కేసిఆరియే తెలంగాణకు శ్రీరామ రక్ష అని, స్థానిక సంస్థల కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆనందరావు, తుమ్మ గంగాధర్, ఎల్లా రాజన్న, జక్కుల తిరుపతి, బుద్ర ప్రవీణ్ గౌడ్, గంగారాం, శంకర్, కమలాకర్రావు, గంగారెడ్డి, హరీష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరెల పంపిణీలో రసాభసా

**-నచ్చిన వారికే ఇస్తున్నారని ఆరోపణ**




**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 25 :** మల్లాపూర్ మండలంలో రేగుంట గ్రామంలో ఇందిరమ్మ చీరెల పంపిణీ కార్యక్రమంలో రసాభాస చోటు చేసుకుంది. మహిళా శక్తి పథకం కింద చీరెల పంపిణీ ప్రభుత్వ కార్యాలయాల్లో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంపిణీ చేయాల్సి ఉండగా గ్రామంలో ఒక శెటర్ రూమ్లో చీరెలను నచ్చిన వారికి మాత్రమే పంపిణీ చేస్తున్నారని మహిళలు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు.కాగా ఎంపీడీవో రేగుంట గ్రామంలో చీరెల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించడానికి రాగా ఆయనను గ్రామపంచాయతీ కార్యాలయంలో ముట్టడించి చీరెల పంపిణీ పారదర్శకంగా జరుపాలని గ్రామంలో జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు.

# కలకలం రేపిన ప్రేమ వివాహం వ్యవహారం

**-పెళ్లి నచ్చక దాడికి పాల్పడిన అమ్మాయి బంధువులు**
**-జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో ఘటన**

**చురకలు విలేకరి,మల్యాల, నవంబర్ 25 :** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన నల్ల ముత్తు కుమార్ ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన మాధవిని ప్రేమించి వారం క్రితం కొండగట్టులో వివాహం చేసుకున్నాడు. అయితే ఈ ప్రేమ వివాహం నచ్చక అమ్మాయి తరుపు బంధువులు సోమవారం మల్యాల మండల కేంద్రంలో ముత్తుకుమార్ ఇంటిపై దాడి చేసి సీనిఫక్కిలో మాధవిని కాదులో లాక్కెళ్లారు. ఈ దాడిలో ముత్తుకుమార్తో పాటు అతని కుటుంబసభ్యులకు గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 25 :** ధర్మపురి పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి మంగళవారం ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లక్ష్మణ్ లావణ్య శంకుస్థాపన చేశారు. సర్వశిక్ష అభియాన్ నిధులు రూ.43 లక్షల వ్యయం తో అదనపు గదులు నిర్మాణం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, మండల విద్యాధికారి, సీతాలక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్, పాఠశాల ఎస్ఓ అరుణ, కాంగ్రెస్ నాయకులు చిపిరిశెట్టి రాజేష్, సింహారాజు ప్రసాద్, రందేని మోగిలి, మాజీ ఎంపిటిసి తోడేటి గంగాధర్ సుముక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ



**చురకలు విలేకరి, ధర్మపురి,నవంబర్ 25 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలను మంగళవారం మండలంలోని తిమ్మాపూర్, రాయపట్నం,నెరేళ్ళ రాజారాం,వివిధ గ్రామాల్లో నాయకులు,అధికారులు పంపిణీ చేశారు.రాయపట్నం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్, రాండేని మోగిలి,తిమ్మాపూర్లో వావిలాల జగదీష్,నెరేళ్లలో జాజల రమేష్, కసారపు బలాగౌడ్,రాజారాంలో ఎదులపురం మహేందర్ తదితరులు పంపిణీ చేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమన్నారు.ఈ కార్యక్రమంలో సింహారాజు ప్రసాద్, సుముక్, వెంగలదాస్ శ్రీనివాస్,కుమ్మరి నవీస్,బండపెల్లి సత్తయ్య కడారీ సంపత్ రెడ్డి బిసగోని కొమురయ్య మెంగని వినోద్ కాళ్ల సత్తయ్య,పంచాయతీ కార్యదర్శిలు మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 25 :** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ నిరుపేదల వివాహానికి ఆర్థికంగా తోడ్పడుతూన్నాయని ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తిరుమల లావణ్య లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధర్మపురి మండలానికి చెందిన 119 మంది.లబ్దిదారులకు కోటి 19 లక్షల 13 వేల 804 రూపాయల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక నాయకులు, తహసీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ తిరుపతి, మండల కాంగ్రెస్ అద్యక్షుడు సంఘనబట్ల దినేష్, పట్టణ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, నాయకులు సింహారాజు ప్రసాద్, రాందేని మోగిలి, సుముక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక.. అక్రమంగా తోడేద్దాం.. అమ్మేద్దాం..

**-బరితెగించిన ఇసుక మాఫియా**
**-దళారుల అడ్డాగా.. మానేరు వాగు**
**-చెక్ డ్యామునే లేపేసిన వైనం**
**-చోద్యం చూస్తున్న అధికారులు**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**



ఇసుక మాఫియా కోట్లాది రూపాయలతో రైతులకు లాభం చేకూర్చేందుకు పర్యావరణం రక్షించేందుకు మానేరువాగులో నిర్మించిన చెక్ డ్యామ్‌ను పేల్చేసారంటే.. మాఫియా ఆగడాలు ఎంతగా మితిమీరాయో..అర్థం చేసుకోవచ్చు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం తనుగుల – ఓదెల మండలం గుంపుల మధ్యనున్న మానేరు వాగులో సుమారు మూడు కోట్ల వ్యయంతో నిర్మించిన చెక్ డ్యామును కూల్చేశారనే ఆరోపణలు వస్తున్నాయి.ఇప్పటికే ఈ విషయమై పోలీసు అధికారులు విచారణ ప్రారంభించారు.స్వయంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,పోలీసు కమిషనర్ గౌస్ ఆలం సంఘటన స్థలాన్ని సందర్శించారు.పోలీసు సాంకేతిక విభాగం రంగంలోకి దిగింది. నిజానికి ప్రస్తుతం మానేరు వాగులో పెద్దగా వరద లేదు. అతిపెద్ద వరదకు సైతం ఈ చెక్ డ్యామ్ తట్టుకుని నిలబడింది.కానీ అకస్మాత్తుగా కూలడం వెనుక కారణం ఏమిటి? ఇది ఇసుక మాఫియా చేసిన దుశ్చర్యనా? లేక సహజంగా కూలిపోయిందా? అనే కోణంలో విచారణ చేస్తున్నారు. చెక్ డ్యాములపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు.మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు స్వయంగా దెబ్బతిన్న చెక్ డ్యామును ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో పాటు పలువురు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలతో పరిశీలించారు.కాంగ్రెస్ నేత ప్రణవ్ కూడా చెక్ డ్యాము‌ను సందర్శించారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. అన్ని కోణాల్లో ఈ అంశాన్ని విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. అనుమానితులపై పోలీసు అధికారులు ఓ కన్నేశారు.

**కాసుల వర్షం కురిపిస్తున్న ఇసుక దందా**

ఇసుక అక్రమ రవాణా దారులకు ఈ దందా కాసుల వర్షం కురిపిస్తోంది. మానేరు ఇసుకకు మార్కెట్ లో మంచి పేరు డిమాండ్ ఉన్నాయి. బేరమాడేటప్పుడు మాములు ఇసుకా? లేక మానేరు ఇసుకా?అని అడుగుతారు.గృహ, వాణిజ్య సముదాయాల, పరిశ్రమల నిర్మాణంలో మానేరు ఇసుకను ప్రాధాన్యం ఇస్తారు.మానేరు ఇసుకతో నిర్మాణాలు బలంగా,మన్నికగా, పటిష్టంగా ఉంటాయన్నది నమ్మకం. హుజురాబాద్,జమ్మికుంట ప్రాంతాల్లో ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పు రూ.ఆరు వేలకు పైగా విక్రయిస్తున్నారు.సుమారు ముప్పై ఏళ్లుగా ఈ దందా నిరంతరం కొనసాగుతోంది.ఇసుక దందా చేసిన మాఫియా..కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటోందనే విమర్శలు వినిపిస్తోన్నాయి.

**దళారులు మూడు రకాలు**

తనుగుల, గుంపుల కేంద్రంగా మానేరు వాగు వద్ద అడ్డా పెట్టి జెసిబిల ద్వారా, కూలీల ద్వారా ఇసుక నింపి సొమ్ము చేసుకునేవారు కొందరుకాగా.. డివిజన్ పరిధిలోని గ్రామాల్లో ఏజెంట్లను పెట్టుకుని ఇక్కడి నుండి కొందరు ఇసుక తరలిస్తున్నారు. కాగా ఆయా గ్రామాల్లో ఉంటూ.. తమ ట్రాక్టర్లద్వారా మానేరు నుండి నేరుగా ఇసుకను గ్రామాల్లో విక్రయించేవారు కూడా ఉన్నారు. ఇలా పదుల సంఖ్యలో ఇసుకను అక్రమంగా నయా పైసా ప్రభుత్వానికి కట్టకుండా తరలిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. ఇసుక వాహనాల వలన ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.

**అధికార యంత్రాంగానికి.. కాసుల పంట**

ఇసుక మాఫియాకు రాజకీయ నాయకుల అండదండలతో పాటు అధికార యంత్రాంగం అందండలు న్నాయనే విమర్శలు ఉన్నాయి. నిజానికి అనుమతి ఉన్న క్వారీ నుండి మాత్రమే ఇసుక తరలించాలి. కానీ తనుగుల మానేరు వద్ద ఎలాంటి క్వారీకి అనుమతి లేదు. కానీ అనధికారికంగా ఇసుకను వేలాది ట్రిప్పులు ప్రతినిత్యం తరలిస్తున్నారు.ఇటు గనులు, భూగర్భ ఖనిజాల శాఖ అధికారులు, రెవిన్యూ, పోలీసు,ఆర్టీఏ అధికారులు రాజకీయ ఒత్తిళ్లతో,అమ్యామ్యాలతో కఠినంగా వ్యవహరించడంలేదనే విమర్శలున్నాయి. ఇక్కడి నుండి హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు కూడా ఇసుక తరలివెళ్తోంది.అప్పుడప్పుడూ తూతూ మంత్రంగా వాహనాలు చెక్ చేయడం, సీజ్ చేయడం నామమాత్రంగా చేస్తున్నారు.ప్రతినిత్యం వేలాది వాహనాల్లో ఇసుక తరలిపోతుండగా..అధికార యంత్రాంగం వాటా ఇక్కడికక్కడ ముట్టజెపుతున్నట్లు తెలుస్తోంది. కేవలం తనుగుల నుండే కాక కొండపాక, విలాసాగర్‌తో పాటు మానేరు పరివాహక ప్రాంతాల నుండి ఎక్కడికక్కడ ఇసుక దందా జరుగుతోంది.హుజురాబాద్ జమ్మికుంట పెద్ద పట్టణాలతో పాటు మేజర్ గ్రామపంచాతీలతో కొందరు పెద్ద ఎత్తున ఇసుక తరలించి రహస్య ప్రాంతాల్లో డంప్ చేస్తున్నారు .అధిక ధరకు విక్రయి స్తున్నారు.

**అక్రమ తరలింపుకు.. ప్రభుత్వ పనుల సాకు..**

ప్రభుత్వానికి సంబంధించిన భవనాలు,మున్సిపాలిటీలు,గ్రామపంచాయతీల్లో సిసి రోడ్ల నిర్మాణాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయనే సాకుతో ఇసుకను మానేరు తరలిస్తున్నారు.అయితే..ఇలా తరలించిన ఇసుకను బహిరంగ మార్కెట్లో అమ్ముకుంటున్నారు.తద్వారా చోటామోటా నేతలు,దళారులు, మాఫియా లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు.

**పర్యావరణానికి విఘాతం**

భూగర్భ జలాలు వృద్ధి చెందాలని, రైతులకు సాగునీరు అందుబాటులో ఉండాలనే సదుద్దేశంతో ప్రభుత్వం అవసరమున్న చోట చెక్ డ్యాములను నిర్మిస్తోంది.ఈ చెక్ డ్యాములు రైతులకు, పర్యావరణానికి మంచి ఫలితాన్ని ఇస్తున్నాయి.వర్షపు నీరు నదుల్లో, సముద్రంలో కలవకుండా ఎక్కడికక్కడ అడ్డుకట్ట వేసి నిరోధించడమే చెక్ డ్యాముల లక్ష్యం.ఇసుక అక్రమ తరలింపుతో పర్యావరణానికి పెద్ద దెబ్బ పడుతోంది.ఏది ఏమైనా ప్రభుత్వం, అధికారులు ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని,అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# శ్రీ శ్రీ శ్రీ మహామ్మాయి దేవి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 25 :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ మహమ్మాయి దేవి అమ్మవారి దేవాలయం లో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం కన్నుల పండుగ గా జరిగాయి.అల్మాస్పూర్ గ్రామంలోని దేవాలయం లో శ్రీ శ్రీ శ్రీ మహమ్మాయి దేవి అమ్మవారి ని ప్రతిష్టించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మంగళవారం ఉదయం సుప్రభాత సేవ కార్యక్రమం ఏడు గంటలకు ఫల పంచామృత అభిషేకం నిర్వహించారు అనంతరం ఎనిమిది గంటలకు విశేషమైన ప్రత్యేక పూజలు 10 గంటలకు మంటపరాధనా,11 గంటలకు దేవి హెూమం12 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమాలను అర్చకులు చింతపల్లి తిరుమల ఆచార్యులు హర్షవర్ధన ఆచార్యులు కన్నుల పండగగా నిర్వహించారు,రాచర్ల గొల్లపల్లి,బొప్పాపూర్ గ్రామాలకు చెందిన ఆర్యవైశ్య సంఘం మహిళా భక్తులు లలితా పారాయణం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని గ్రామంలోని ప్రధాన విడుదల లో పల్లకి సేవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప గురు స్వామి పందిల్ల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్ది లక్ష్మారెడ్డి, దోమ్మాటి నరసయ్య, గుండాడి రాంరెడ్డి,బండారి బాల్రెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్,శెట్టి పల్లి బాలయ్య, సిరిసిల్ల సురేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్యాక్స్ చైర్మన్ జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ పిల్లి రేణుక కిషన్ ఎల్లగందుల నరసింహులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అన్నప్రసాద వితరణ చేశారు.



## మహిళల రక్షణకే షీ టీం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్25 :** రామగుండం సి.పి ఆదేశాల మేరకు,పెద్దపెల్లి షీ టీమ్ వారు, పెద్దపెల్లి, క్రిస్టియన్ కాలనీ లోని గాయత్రి జూనియర్ కాలేజీ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, అనగా డ్రగ్స్ మరియు చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని, అమ్మాయిల జోలికి వెళ్తే ఎలాంటి చెర్యలు తీసుకోబడుతాయానీ తెలిపారు, ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత, మరియు , ప్రిన్సిపాల్ కుమార్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 25 :** వీణవంక మండల కేంద్రంలో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళకు చీరలు ఐకెపి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడారు.కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశమన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండీ సాహెబ్ హుస్సేన్,జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్,గ్రామ శాఖ అధ్యక్షుడు మోటం శ్రీనివాస్,వోరెం రాజ్కుమార్, సీసీ ఆనంద్,తిరుపతి,మహిళ సహాయక సంఘాల సభ్యులు రాధ,గట్ల పద్మ,కదర్ల స్వప్న,నీల పద్మ,వోరెం సంధ్య,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో యువతి బలవన్మరణం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 25 :** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి కి చెందిన అందె నీరజ అనే మహిళ మంగళవారం బలవన్మరం చెందింది. నీరజ భర్త ఉపాధి కొరకువిదేశం కు వెళ్లినట్లు సమాచారం. మృతురాలికి కుమారుడు ఉన్నాడు. సంఘటన స్థలానికి ఎల్లారెడ్డిపేట పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనకు సంబంధించి కారణాలు తెలియరాలేదు.శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పోలీసులు సిరిసిల్ల ఏరియా ఆసుపత్రి కి తరలించారు,

# బాలిక విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 25 :** బాలికల బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు వాళ్ళను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం ద్వారానే భవిష్యత్తులో మహిళా సాధికారతను సాధించ వచ్చునని పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయకర్త డా. దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ జాబు సుచరిత అన్నారు.పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యం లో బాల్య వివాహాల నిర్మూలన అనే అంశంపై మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూలసాలలో పిల్లల కు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పిల్లలకు బాల్య వివాహాల నిర్మూలన అనే అంశంపై రంగవళ్లుల పోటీలు నిర్వహించారు.రంగవళ్లులను రంగులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం తో పాటు సందేశాత్మకత ఉట్టిపడేట్టుగా అత్యంత ప్రతిభాపాటవాలు కనబరిచిన పిల్లలకు బహుమతులను అందించారు. విద్యార్థులకు బాలల హక్కులు, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. మహిళలపై గృహహింస, వయోవృద్ధుల రక్షణ, దివ్యాంగులపై వివక్షను నిర్మూలించడానికి టోల్ ఫ్రీ నంబర్లను తెలియజేశారు.టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించిన వారి వివరాల ను ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుందని పేర్కొన్నారు. సెప్టెంబర్,అక్టోబర్ మాసాల్లో వంద శాతం హాజరు కలిగిన పిల్లలకు కమల ఫౌండేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ అబ్దుల్ హైజావీద్, ఉపాధ్యాయులు సాదుల వేంకటేశ్వర్లు, కూకట్ల తిరుపతి, బాదం జ్యోతి, కరాటే మాస్టర్ కొండిల్ల సదానందం, కాంపెల్లి కొమురయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పద్య రచన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 25 :** తెలంగాణ సారస్వత పరిషత్ వారు బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పద్య రచన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేట విద్యార్థులు E. సారిక(10వ) P. దివ్య జ్యోతి(8వ) D. హర్షిణి(8వ) A.సంజన(8వ) V.నందిని (8వ)తమ ప్రతిభను చూపించి పోటీలో ప్రోత్సాహక విజేతలుగా నిలిచారు.వారికి గత ఆదివారం (23.11.2025) నాడు జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి గారు, ఆచార్య డాక్టర్ జుర్రు చెన్నయ్య గారు మరియు పలువురు ప్రముఖుల సమక్షంలో బహూకరించిన మెమెంటోలను ప్రశంసా పత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తిరుమల మనోహరాచారి స్వీకరించారు.అట్టి మెమెంటోలను మరియు ప్రశంసా పత్రాలను నేడు(25.11.2025) పాఠశాలలో ఆయా విజేతలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువు మాత్రమే కాకుండా ఆటలు,క్రీడలు,సాహిత్యం, కళలు తదితర అన్ని రంగాలలో తమ ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా నిలవాలని పిలుపునిచ్చారు.పిల్లలకు పద్య రచనలో శిక్షణనిచ్చిన తెలుగు విభాగాన్ని అభినందించారు ఇందుకు కృషి చేసిన పాఠశాల తెలుగు ఉపాధ్యాయ బృందం శ్రీ నర్రా అంజన్ రెడ్డి గారు,అజ్మీర బీకు నాయక్ గారు, హిందీ ఉపాధ్యాయులు శ్రీ పొర్ల వేణు గోపాలరావు గారు తదితర ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.విజేతలైన విద్యార్థులనుపలువురు అభినందించారు.



# బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవు

**-జిల్లా ఎస్పీమహేష్ బి. గితే.**
**-గడిచిన సంవత్సర కాలంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 3740 మందిపై కేసులు నమోదు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 25 :** రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, మద్యం సేవించి వాహనాలు నడుపుతే జరిమానాలు,జైలు శిక్షలు తప్పవు. జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, ప్రజాశాంతి భద్రత,రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచడం జరిగిందని. ఇందు లో భాగంగా గడిచిన సంవత్సర కాలం లో 3740 మందిపై పెట్టి కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు .బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రదేశాలపై సమాచారం సేకరిస్తున్నామని దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో లైటింగ్ తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి మరింత సమర్థవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని క్రమం తప్పకుండా గుర్తించడంతో పాటుగా పెట్రో కార్స్,బ్లూ కోల్ట్ పోలీస్ సిబ్బంది బహిరంగ ప్రాంతాలలో మద్యం సేవించే ప్రాంతాల్లో నిఘా కఠినతరం చేయడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు.రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పరిధిలో ప్రతి రోజుల వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుదని,గడిచిన ఏడు నెలల్లో జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 10980 మంది పట్టుబడ్డారని, వారికి జరిమానాలు విధించడం జరిగిందని,260 మందికి జైలు శిక్షలు విధించడం జరిగిందన్నారు.మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణాశాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని,జిల్లాలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం తో పాటుగా,మద్యం సేవించి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు.

# పలువురికి బాదినేని పరామర్శ

**చురకలు విలేకరి,ధర్మపురి, నవంబర్ 25 :** ధర్మపురి,బుగ్గారం మండలం లోని పలువురు కుటుంబాలను మాజీ జడ్పీటీసీ బాదినేని రాజేందర్ పరామర్శించారు.తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్,కాళ్లశేఖర్ అనారోగ్యం కు గురైన విషయం తెలుసుకుని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.ఆయన వెంట తిమ్మాపూర్ నాయకులు వావిలాల జగదీష్, ఆర్ ఎంపీల గౌరవ అధ్యక్షుడు సిరికొండ అశోక్,ఉయ్యాల రాజు ఉన్నారు.



## గిరిజన గురుకుల కళాశాల విద్యార్థినిలకు గీజర్ సౌకర్యం

**-ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఔదార్యం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 26 :** మంథని గిరిజన గురుకుల కళాశాల విద్యార్థినిలకు చలికాలం దృష్ట్యా గీజర్ సౌకర్యం కల్పించి ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఇండియా ఔదార్యం చాటుకున్నారు.మంగళవారం అమ్మ స్వచ్ఛంద సంస్థ సహకారంతో గిరిజన గురుకుల ఆశ్రమ కళాశాల ఉపాధ్యాయులకు గీజర్ అందజేశారు.ఇటీవల అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు గిరిజన ఆశ్రమ కళాశాలలో నిర్వహించగా విద్యార్థినిలు గీజర్ లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఇండియా డాక్టర్ డాక్టర్ మాథ్యూ డేనియల్ దృష్టికి తీసుకురావడంతో విద్యార్థుల సౌకర్యార్థం గీజర్ మంజూరు చేసి మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్,కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ అమ్మ ఆనంద్ కుమార్,గిరిజన గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపల్ అరుణ,లెక్చరర్స్ శ్రీలత,రజిత,విశ్వశాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలి

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**
**-భూ భారతి దరఖాస్తులపై సమీక్ష**
**-కొనుగోలు కేంద్రాల్లో పరిశీలన**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 25 :** రైతులు ఆయిల్ పామ్ పంట సాగు పై దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. బోయినపల్లి తహసీల్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భూ భారతిలో భాగంగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో ఆరా తీశారు. అనంతరం స్తంభంపల్లి, అనంతపల్లి, కోరెం, తడగొండ, బోయినపల్లి, కొదురుపాక, మాన్వాడ,ఇల్లంతకుంట మండలం పొత్తూర్, గాలిపెల్లి, ముస్కానిపేట, అనంతారం,పెద్దలింగాపూర్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించి, నిర్వాహకులకు సూచనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దానితో ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. సమీపంలోని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 25 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్రీయ బాల స్వస్థియ మరియు జాతీయ సేవా పతకం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ప్రభుత్వ డాక్టర్లు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సాయిచంద్ర, డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉంటేనే చక్కగా చదువగలమని, ఆరోగ్యమే మహాభాగ్యమని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి గజ్జెల గంగాధర్, కళాశాల ఇంచార్జి క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పర్శరాములు, చెరుకు భూమక్క, నీరటి విష్ణుప్రసాద్, బుట్ట కవిత, అనుముల రవిచంద్ర, వెల్లండి సౌమ్య,అగోలం గౌతమి, ఫార్మాసిస్టు అంజలి, గౌరీ ,ఆశా ఉద్యోగులు బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, సుల్తానా ,విద్యార్థులు పాల్గొని వైద్య సేవల్ని సద్వినియోగం చేసుకున్నారు.

# రైస్ మిల్లర్లు తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత**



**చురకలు విలేకరి, కోరుట్ల / రాయికల్, నవంబర్ 25 :** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కటెక్టర్ బి.ఎస్.లత అన్నారు. మంగళవారం కోరుట్ల మండలంలోని జోగనిపల్లి,రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను,రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆకస్మికం గా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నా దృష్ట్యా రైతులు ధాన్యం ఆరబోసుకుని తేమ శాతం వచ్చేలా సహకరించాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రైస్ మిల్లులకు తరలిం చాలని అధికారులను ఆదేశించారు. దళారులకు ధాన్యం అమ్మి రైతులు మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుని మద్దతు ధర పొందాలన్నారు.ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేందుకు రైస్ మిల్లర్లు అందరూ సహకరించాలన్నారు. మిల్లర్లు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా నాణ్యమైన గోనె సంచులు పంపాలన్నారు.తేమ శాతంలో తేడాలు రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు.కొను గోలు కేంద్రాల వద్ద రైతులకు అవసం మైన వసతులు కల్పించాలన్నారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుం డా దిగుమతి అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికా రులు, సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించే ఉద్యోగం ఆనందంగా ఉంది

**-యూపీఎస్సీ లేక డిప్యూటీ కలెక్టర్ లక్ష్యం**
**-ఎంపీడీవో సాదినేని ప్రియాంక**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 25 :** ప్రజా సమస్యలు పరిష్కరించే ఉద్యోగం దొరకడం ఆనందంగా ఉందని అలాగే తమ లక్ష్యం యూపీఎస్సీ లేక గ్రూప్ వన్ డిప్యూటీ కలెక్టర్ సాధించడమే తమ లక్ష్యంగా ఉందని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగ ఆమె మాట్లాడారు.

**పూర్తి పేరు:** సాదినేని ప్రియాంక

**పుట్టిన తేదీ:** 4 డిసెంబర్ .1999

**సొంత గ్రామం :**వల్లంపహాడ్ కరీంనగర్ జిల్లా.

**తల్లిదండ్రులు :**సాధినేని రాజు లావణ్య.

**చేసిన ఉద్యోగాలు :**గ్రూప్ ఫోర్ ర్యాంకులో 457 సాధించడం జరిగిందని పేర్కొన్నారు.

**మీ లక్ష్యం ఏమిటి:** యు పి ఎస్ సి ఆర్ గ్రూప్ వన్ డిప్యూటీ కలెక్టర్ సాధించడమే లక్ష్యం పేర్కొన్నారు.

**తండ్రి:** పోలీసు శాఖలో ఉద్యోగం.

**తల్లి:** గృహిణి

**పాఠశాల చదువు:** జగిత్యాల మంథని పట్టణాల్లో పూర్తయింది.

**ఇంటర్:** చదువు కరీంనగర్.

బీటెక్ మెకానికల్ ఇంజనీర్ జెఎన్టియు హైదరాబాద్. గ్రూప్ వన్

**ఎన్నిసార్లు అటెండ్ చేశారు :** గ్రూప్ వన్ మూడుసార్లు ప్రిలిమ్స్ జరిగింది.

**మళ్లీ గ్రూప్స్ కు ప్రిపేర్ అవుతున్నారా :** యూపీఎస్సీకి మళ్లీ ప్రయత్నిస్తాను యూపీఎస్సీ సాధన నా లక్ష్యం అని పేర్కొన్నారు.

మూడుసార్లు క్వాలిఫై అయ్యాను.

**ఫస్ట్ పోస్టింగ్ ఎలా ఉంది:** మొదటి పోస్టింగ్ చాలా బాధ్యత గల ఉద్యోగం దొరికింది ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించే వీలున్న ఉద్యోగంలో ఉండడం చాలా సంతోషకరంగా ఉందని ఆమె పేర్కొన్నారు ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న ప్రజలు నేరుగా తమ కార్యాలయానికి రావాలని అట్టి సమస్య తమ ముందు ఉంచితే దాని పరిష్కరిస్తారని ఆమె పేర్కొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అత్యధిక లాభాలు

**-సహకార సంఘాల పాలకవర్గాలు టార్గెట్ రీచ్ కావాలి**
**-ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలి**
**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 25 :** ఆయిల్ ఫామ్ తోటల సాగుతో అత్యధిక లాభాలు గడించవచ్చని ఒకసారి పంట సాగు చేస్తే 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే పేర్కొన్నారు. ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గాలు కార్యదర్శులకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి జిల్లాలో 3000 ఎకరాల్లో రైతులు ఆయిల్ ఫామ్ తోటల సాగు చేపట్టేలా కృషి చేయాలని సూచించారు.మంగళవారం సాయంత్రం ఆయిల్ ఫామ్ తోటల పెంపకం పై కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గాల సభ్యులు కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల పెంపకంతో అత్యధిక లాభాలు గడించవచ్చని తెలిపారు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు కార్యదర్శులు పెద్ద సంఖ్యలో రైతులు ఆయిల్ ఫామ్ తోటల పెంపకం చేపట్టేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి సహకార సంఘం పరిధిలో ప్రభుత్వం విధించిన టార్గెట్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ తోటల పెంపకం చేపట్టాలని సూచించారు. నాలుగు నెలల లోపు జిల్లాలో 3,000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటల సాగు ప్రారంభమయ్యేలా చూడాలని అందరూ సమిష్టిగా టార్గెట్ రీచ్ కావాలని కోరారు. వన్ టైం ఇన్వెస్ట్మెంట్ పంట ఆయిల్ ఫామ్ తోటల పెంపకం అని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ తోటల పెంపకం వల్ల లాభాలు సాగు.. అంతర పంటల సాగు తదితర వివరాలపై ఉద్యానవనం శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఒక్కసారి పంటను సాగు చేస్తే 30 ఏళ్ల వరకు దిగుబడి వస్తూనే ఉంటుందని అధిక లాభాలు గడించవచ్చని వివరించారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు, వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవనాధికారి కమలాకర్ రెడ్డి వివిధ ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు కార్యదర్శులు వ్యవసాయ ఉద్యానవన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, మాజీ మంత్రిని కలిసిన నూతన కార్యవర్గం



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 25 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇటీవలే నూతనంగా ఎన్నికైన ట్యాక్సీ డ్రైవర్ ఆసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్,మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజెరింగి సందయ్యలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డిలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సురుగు వెంకటేష్, రమేష్, తిరుపతి,రఫీ, జోసఫ్,రాము,భాస్కర్,సాయి,హరీష్,తరుణ్,రాజు,సాయి,నగేష్, ప్రవీణ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 25 :** ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ గ్రామంలో ఎస్సీ ఎస్టీ స్లబ్ ప్లాన్ ద్వారా మంజూరు అయినా 12 లక్షల రూపాయల డ్రైనేజీ నిర్మాణానికి హరిదాస్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంగ మల్లారెడ్డి మాట్లాడుతూ గౌరవనీయులు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గారికి ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రోడ్డ రామచంద్రం, వంగ మల్లారెడ్డి, గురక పరుశురాములు, చిర్రం నాగరాజు యాదవ్, బొల్లు గంగయ్య యాదవ్, ఉప్పుల రవి, మానక సతీష్ యాదవ్, తిప్పర వేణి ఎల్లం, పాతూరి వెంకట్ రాజిరెడ్డి, జక్కుల దేవయ్య, గుమ్మడి ప్రభాకర్, చీకట్ల నారాయణ, వట్టెల రాములు, బుర్ర వేణి రాజయ్య, మట్టెల ఎల్లయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహిత కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన సదస్సు




**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 25 :** కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్ గ్రామ శివారులోని మైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలురు 3లో జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ అధ్యక్షతన కరీంనగర్ కలెక్టర్ ప్రారంభించిన "స్నేహిత" కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు విద్యార్థులకు బాలలపై వివిధ రకాల వేధింపులు, సమాజిక మాధ్యమాల దుష్ప్రభావం, మాదకద్రవ్యాల దుష్ప్రభావం పై అవగాహన కల్పించారు. పిల్లల సమస్యల పరిష్కారం కోసం అందరం కృషి చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లలపై జరుగుతున్న వివిధ రకాల వేధింపుల గురించి వాటిని ఎలా ఎదుర్కోవాలో, సామాజిక మధ్యమాలు మన మంచి కోసం వాడాలని కానీ పిల్లలు వాటిని దుర్వినియోగ పరచడం ద్వారా ఏవిధంగా జీవితాలు చెడిపోతున్నాయో సోదాహరణంగా తెలిపారు.ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ చంద్రమోహన్ గారితో పాటు చామనపల్లి మెడికల్ అధికారి డా. ఫిరోజ్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కమిటీ మెంబర్ ప్రియాంక, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ నిర్మల, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మానేరు వాగు చెక్ డ్యామ్ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి

**-మాజీ మంత్రి హరీష్ రావు**
**చెక్ డ్యామ్‌ను పేల్చివేసిన ఇసుక మాఫియా**
**-పాల్గొన్న మాజీ మంత్రి గంగుల, ఎమ్మెల్యే లు కౌశిక్ రెడ్డి, సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 25 :** జమ్మికుంట మండలం కేంద్రంలోని తనుగుల గ్రామ శివారు లోని మానేరు నదిపైన ఇటీవల కూలి పోయిన చెక్ డ్యాంను మాజీ మంత్రులు హరీష్ రావు,గంగుల కమలాకర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు ..పలువురు ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ 24 కోట్ల వ్యయంతో నిర్మించిన చెక్ డ్యామ్ ను ఇసుక మాఫియా చెందిన కొందరూ చెక్ డ్యామ్‌ను ఉద్దేశ్యపూర్వకంగా కూల్చివేశారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చెరువులు,కుంటలు,చెక్ డ్యామ్‌ల కూల్చి వేతలు పరిపాటిగా మారిందాన్నారు.గతంలో హుస్సేన్మియా వాగుపై అదే విధంగా నిర్మల్ జిల్లా స్వర్ణ వాగు పై పెల్చివేశారు.ప్రస్తుతం మానేరునదిపై చెక్‌డ్యామ్ పెల్చివేశార న్నారు.ఆనాడురైతు సంక్షేమం కోసం బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో 24 కోట్లతో ఏర్పాటు చేసిన చెక్ డ్యామ్‌ను రాత్రికి రాత్రే ఇసుక మాఫియా ముసుగులో పెల్చివేశారాన్నారు.రాష్టం లో ఇసుక మాఫియా రాజ్యమేలుతుంద న్నారు.కాంగ్రెస్ పాలనలో ఒక చెక్ డ్యామ్ కూడా కట్టలేదన్నారు.బిఆర్ఎస్ పాలనలో 12వేల,చెక్ డ్యామ్‌లు, 44వేల చెరువులు,కుంటలకు మరమ్మతు పనులు చేశామన్నారు. హైదరాబాద్ లో హైడ్రా పేరుతో పేద రైతుల ఇండ్లను కూల్చి వేస్తున్నారని ఆరోపణలు చేశారు.మానేరుపై చెక్ డ్యామ్ కూల్చి మూడు రోజులైనా ఇప్పటి వరకూ కూల్చిన వారిని పట్టుకోలేదన్నారు.చెక్ డ్యామ్‌ను కట్టిన రాఘవ కన్ స్ట్రక్షన్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ లో డ్రామా కంపనిగా మారిందాన్నారు. రెండేళ్ల పాలనలో 12 లక్షల ఎకరాలు కాదు, ఒక్కలక్ష ఎకరాలకు కూడా సాగు ఇవ్వలేదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ల పేరిట కాలయాపన చేస్తున్నా రని అన్నారు.దీన్ని బట్టి చూస్తే ఆనాడు కాంగ్రెస్‌నే కుట్రలు చేసి కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చి వేయవచ్చని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు.గతంలో హుస్సేన్ మియా పై చేక్ డ్యామ్‌లు పేల్చి నప్పుడు చర్యలు తీసుకుంటే ఈ పరిస్థితులు వచ్చేవి కావని అన్నారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు చెందిన రైతులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 25 :** మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా,గ్రామీణ ప్రాంతాల్లోనీ మహిళ స్వయం సహాయక సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉంటుందని,హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 3,952 లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 83 లక్షల వడ్డీలేని రుణాల నిధులను విడుదల చేసామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటినుండి మహిళల అభివృద్ధి ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలు మహిళల కోసం అమలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పుడు వడ్డీ లేని రుణాల నిధులు మంజూరుతో మహిళలకు మరింత చేయూతనిచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉంటుందని అన్నారు.ఈ నిధుల మంజూరు ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ,మహిళలు తమ వ్యాపారాలను, స్వయం ఉపాధి కార్యక్రమాలను మరింత విస్తరించుకోవడానికి దోహదపడుతుందని అన్నారు.

# పంచాయతీ పండగ వచ్చేసింది..కోడ్ కూసింది..

**-పంచాయతీల రిజర్వేషన్లు వచ్చేసాయ్**
**-హీటెక్కుతున్న గ్రామ రాజకీయం**
**-అప్రమత్తమైన రాజకీయ పార్టీలు**
**-"సర్పంచ్ సాబ్" అనిపించుకోవడానికి.. ఆశావహుల ఆరాటం**
**-హుజురాబాద్ మండల పంచాయతీల రిజర్వేషన్లు ఇవే**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, నవంబర్ 25 :** హుజురాబాద్ మండలంలోని 20 గ్రామపంచాతీల సర్పంచ్,వార్డ్ మెంబర్ స్థానాల రిజర్వే షన్లను అధికారులు మంగళవారం విడుదల చేసారు.రాష్ట్రంలో గ్రామ పంచాయతీల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల అయింది.డిసెంబర్ 11,14, 17 తేదీలలో గ్రామపంచాయతీల ఎన్ని కలు జరగనున్నాయి.పోలింగ్ ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుంది. అదేరోజు మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ జరుగుతుంది.మూడు విడుద లుగా ఎన్నికలు నిర్వహిస్తారు. హుజురా బాద్ మండలంలోని అంబేద్కర్ నగర్ ఎస్సి జనరల్, బొత్తలపల్లి బిసి జనరల్, చెల్పూర్ ఎస్సి మహిళ, చిన్నపయ్యపల్లి జనరల్, ధర్మరాజుపల్లి బిసి మహిళ, జూపాక బిసి మహిళ, కందుగుల బీసీస్ జనరల్, కనుకులగిద్ద ఎస్సి మహిళ, కాట్రపల్లి జనరల్ మహిళ, మందాడిపల్లి జనరల్ మహిళ, పెద్దపయ్యపల్లి బిసి జనరల్, పోతిరెడ్డిపేట బిసి మహిళ, రాజపల్లి జనరల్, రాంపూర్ జనరల్ మహిళ, శాలపల్లి - ఇందిరానగర్ జనరల్, సింగాపూర్ ఎస్సి జనరల్, సిర్సపల్లి జనరల్, తుమ్మనపల్లి జనరల్ మహిళ, వెంకట్రావుపల్లి జనరల్ అయ్యాయి. రిజర్వేషన్లు ఖరారు కావడంతో, నోటిఫికేషన్ రావడంతో ఆశావహులు అప్రమత్తం అయ్యారు. గ్రామంలో రాజకీయం వేడెక్కుతోంది. రాజకీయ పార్టీలు అలర్ట్ అయ్యాయి. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకునేందుకు కసరత్తు చేస్తున్నాయి.ముఖ్యంగా జనరల్ స్థానాల్లో అలాగే బిసి జనరల్ స్థానాల్లో పోటీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆశావహులు అప్పుడే సమీకరణాలు ప్రారంభించారు. తమ రాజకీయ ఆధిపత్యాన్ని పంచాయతీ ఎన్నికల్లో చాటాలని ఆశావహ అభ్యర్థులు, రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి.ఎన్నికల్లో గెలిచి "సర్పంచ్ సాబ్"అని అనిపించుకు నేందుకు ఆశావహులు తహతహలాడు తున్నారు. పంచాయతీ ఎన్నికల రేపోమాపో మోగనుంది. ఈ ఎన్నికల్లో కూడా అభ్యర్థులు ఖర్చుకు వెనుకాడొద్దని అనుకుంటున్నారు.ఇటు గ్రామంలో గౌరవం, మర్యాద పెరగడంతోపాటు మండలంలోనూ..అధికార యంత్రంగం లోనూ..మాట చెల్లుబాటు అవుతుందనే ఉద్దేశంతో లక్షలు ఖర్చుపెట్టేందుకు కూడా వెనుకాడని పరిస్థితి ఉంది.

**పంచాయతీ ఎన్నికలకు రియల్ దెబ్బ**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు గతంలో వలె అభ్యర్థులు ఉరుకులాడడం లేదు. ఇందుకోసం ఆచితూచి అడిగేస్తున్నారు. గతంలో సర్పంచులకు బిల్లులు రాకపోవడం, ప్రతి సమస్యను సర్పంచ్ పైకి నెట్టడం వంటివి ఇందుకు కారణాలయ్యాయి. గతంలో బిల్లులు రాక కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా జరిగాయి.అలాగే అన్ని వ్యాపారాలు నిస్తేజంగా ఉండడం తో డబ్బులు పెట్టడం ఇబ్బందిగా మారింది. మరోవైపు రియల్ ఎస్టేట్ కూడా బూమ్ లేకపోవడంతో రియల్ వ్యాపారులు ఎన్నికల్లో పోటీకి నిరాసక్తత చూపుతున్నారు.లక్షలు ఖర్చుపెట్టి గెలిస్తే ఏమొస్తుంది అనే భావనలో కూడా కొంతమంది ఉన్నారు.ఇది ఏమైనా పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్తో గ్రామాల్లో సందడి నెలకొంది.

# నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి



**-ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్**
**-ప్రజా సంబంధాల విభాగం ఆర్.జి-3 & ఎ.పిఎ డైరెక్టర్ (ఇఅండ్ఎం)**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 25 :** యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్) శ్రీ ఎం.తిరుమల రావు అన్నారు.వారు మంగళవారం సింగరేణి రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1 లోని ఎస్ & డి, బేస్ వర్క్ షాప్, క్వారీలోని వ్యూ పాయింట్ లను సందర్శించి నడుస్తున్న పనులను పరిశీలించారు. తదుపరి సోలార్ ప్లాంట్ ను సందర్శించి పరిశీలించారు. డైరెక్టర్ ఇ అండ్ ఎం గా పదవి బాధ్యతలు చేపట్టి మొదటిసారి ఏరియాకు విచ్చేసిన సందర్భంగా జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఓసిపి-2 ఉపరితల గనిని సందర్శించి వ్యూపాయింట్ నుండి క్వారీ లో నడుస్తున్న పనులను పరిశీలించారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి తీసుకుంటున్న చర్యల గురించి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వివరించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ గారు మాట్లాడుతూ నిర్దేశించిన ఓబి, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను,ప్రణాళికను రూపొందించు కోవాలని,యంత్రాలు ఎక్కువ సమయం ఉపయోగించినందుకు అందుబాటులో ఉండేలా చూడాలని, పని విధానాన్ని మెరుగుపరుచుకోవాలని పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, ఇంచార్జ్ ఎస్వోటుజిఎం బి.వి. సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి పాంటింగ్, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, మేనేజర్లు కె.వి.రామారావు, పాపయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



**చురకలు విలేఖరి, పెగడపల్లి నవంబర్ 25 :** పెగడపల్లి మండలం లోని కీచులాట పల్లి గ్రామ మాజీ సర్పంచ్, సిపిఐ పార్టీ జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ తల్లి ఇరుగురాల మల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్న విశ్వనాథ్ కీచులాట పల్లి గ్రామంలోని ఇరుగురాల భూమేశ్వర్ ఇంటికి వెళ్లి అనారోగ్యంతో బాధపడు తున్న ఇరుగురాల మల్లవ్వను మంగళ వారం పరామర్శించి, అనారోగ్యానికి గల కారణాలను భూమేశ్వర్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకుడు మహేష్, సిపిఐ పార్టీ పెగడపల్లి మండల కార్యదర్శి శనిగరపు ప్రవీణ్ ఉన్నారు.